తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం · సూర్యాపేట · యాదాద్రి భువనగిరి

శనివారం 08 నవంబర్ 2025 | పేజీలు : 8




# యాసంగి బొనస్ లేదు

○ వర్ష కాలం కొనుగోలు కేంద్రాలు జాడ లేదు

○ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించెది ఎప్పుడు?



**అన్నపురెడ్డిపల్లి నవంబర్ 7 (జనంసాక్షి)**

రైతే రాజు అంటు అసలు మద్దతు ధరతో పాటు క్వింటాకు బోనస్ 500 రూపాయలు ఇస్తామని చెప్పడంతో రైతులు ఎంతో హర్షం వ్యక్తం చేసినారు బోనస్ గత వర్షాకాలం సీజన్ లో మాత్రం బోనస్ తీసుకొని అదే ఆశతో గత యాసంగిలో రైతులు బోనస్ కోసం ఎంతో శ్రమించి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకున్న వారి ఆశలు మాత్రం నిరాశలు అయినాయి.గత యాసంగిలో వరి పంట అమ్ముకున్న రైతులు వచ్చే నెలలో బోనస్ వస్తాయి అని గత ఎనిమిది నెలలుగా ఎదురు చూసిన వారికి మాత్రం బోనస్ జాడే కనడటం లేదు అని అవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్ష కాలం వరి పంటకు బోనస్ ఇచ్చి యాసంగి వరి పంటకు బోనస్ ఇవ్వకపోవడం ఏమిటి అని రాష్ట్రంలో ఒక రకం పంటకు రెండు రకాలుగా ఎలా ఉంటాయి అని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో మొత్తం పది పంచాయితీల్లో 8 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత యాసంగిలో సుమారు 65 వేల క్వింటాలు రైతులు దగ్గర నుండి ఒక్క అన్నపురెడ్డిపల్లి మండల రైతులకు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు 500 రూపాయలు ప్రకారం 3 కోట్ల 5 లక్షల 5000 రూపాయలు బోనస్ రావాలని రైతులు ఈ సారి వర్ష కాలం పంట వచ్చే సరికి అయిన బోనస్ వస్తాయి అని ఎదురు చూసిన వారి ఆశలు మాత్రం నిరాశలే అయినాయి అని పలువురు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా వుండటం వర్షాకాలం వరి పంట దిగుబడి తక్కువ రావడంతో కౌలు రైతులు అయితే పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితులు లేవని కౌలు కూడా వడ్డీకి తీసుకువచ్చి కౌలు కట్టాలి అని దీనికి తోడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభం కాకపోవడంతో మండలంలో ముందస్తుగా వరి కోతలకు రావడంతో కోత కోసి ధాన్యాన్ని ఆరబోసి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు తెరుస్తారో అని రైతన్నలు ఎదురుచూపులు. మండలంలో సుమారు 7990 ఎకరాల్లో వరి పంట సాగు చేస్తూ ఒక్క వర్ష కాలం సీజన్ లో 2,54000 క్వింటాల ధాన్యాన్ని రైతులు అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా పండిస్తున్నారు అని జిల్లాలో అన్నపురెడ్డిపల్లి మండలం వరి పంట సాగులో ఎంతో ముందు వుంటు అందరి కంటే ముందుగా వరి కోతలు కోయడం జరుగుతుందిఅని అయిన కూడా రైతులు బాధలు పట్టించుకోకుండా ఇంత వరకు కొనుగోలు కేంద్రాలు జాడే లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం వర్ష కాలం వరి పంట కూడా మండలంలో పలు గ్రామాల్లో ముందస్తుగా వరి కోసిన ఇంత వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో మద్దతు ధరతో పాటు వర్ష కాలం అయిన బోనస్ తీసుకుందాము అనుకున్న రైతులకు నిరాశే ఎదురైంది.ఇప్పటికే రాజపురం గ్రామంలో సుమారు వంద ఎకరాలు వరి పంట కోసి ధాన్యం కొనుగోలు కేంద్రాలు జాడ లేకపోవడంతో ప్రతి రోజు కురుస్తున్న చిన్నపాటి వర్షాలకు భయపడి రైతులు చేసేది ఏమిలేక ధాన్యం అంత తక్కువ ధరకే అమ్మాల్సి వస్తుంది అని వాపోతున్నారు.కొంత మంది రైతులు గత యాసంగిలో ఎంతో కష్టపడి పండించిన పంట ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకున్న బోనస్ మాత్రం రాలేదు అని కొంత మంది రైతులు ఈ సారి ఏ విధంగా అయిన వర్ష కాలంలో బోనస్ వస్తుంది అనే ఆశతో కోసిన ధాన్యాన్ని అమ్ముకోకుండ ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం ఎదురు చూస్తున్నారు.రెండు మూడు రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి మండలంలో వున్న రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం మద్దతు ధరకు అమ్ముకొని బోనస్ తీసుకునే విధంగా సంబధిత అధికారాలు చూడాలని పలు గ్రామాల రైతులు కోరుకుంటున్నారు.





## బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో మాత్రమేసాధ్యం

○ జూబ్లీహిల్స్ ప్రచారంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

○ జిల్లా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

**కామేపల్లి,నవంబర్ 07 (జనంసాక్షి):**

రాజకీయ వర్గాలకు కతీతంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యపడుతుందని,కాంగ్రెస్ పార్టీలోనే నిజమైన రాజకీయ ప్రజాస్వామ్యం ఉందని, బీసీ బిడ్డ నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లకు పిలుపునిచ్చారు.

మిగతా 4లో



## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

పట్టణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పట్టణాన్ని చెత్త రహిత పట్టణంగా చేయుటలో ముందుండాలని మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి తెలిపారు.స్వచ్ఛ సూర్యాపేట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 10వ వార్డు కుప్పిరెడ్డి గూడెంలో నిర్వహించిన పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత నినాదంతో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్వయంగా పాల్గొని వీధి పక్కన పెరిగిన కలుపు మొక్కలను తొలగించారు.ప్రజల్లో పరిశుభ్రత పట్ల చైతన్యం కల్పించేందుకు అధికారులందరూ ప్రజలతో కలిసి పనిచేయాలని సూచించారు. అనంతరం

మిగతా 2లో

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలి

○కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

○రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు తీసుకోవాలి

○గ్రామ పోలీసు అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా పని చేయాలి

○శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం అందుబాటులో ఉంటూ పని చేయాలి




**కొండమల్లేపల్లి, నవంబర్ 7 (జనంసాక్షి):**

కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ను శు క్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్. అనంతరం పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు స్థితిగతులు గురించి ఎస్ఐ అజ్మీరా రమేష్‌ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలు, సిబ్బందికి కేటాయించిన కిట్లను ఎస్పి పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న నమోదైన కేసుల వివరాలు స్టేషన్ రికార్డులు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం శిక్ష పడే విధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా

మిగతా 2లో

# త్రివేణిలో ప్రత్యేక కార్యక్రమాలు





**ఖమ్మం, (జనం సాక్షి):** వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం త్రివేణిలో విద్యార్థుల చేత గ్రౌండ్లో వందే మాతరం గీతాలపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యార్థులకు వందేమాతరముకు సంబంధించి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాటలు పాడారు. విద్యార్థులు మ్యూజికల్ ఇన్స్ట్రుమెంట్స్ తో వందేమాతరం ఆలపించి, నృత్యాలు చేసి అలరించారు. విద్యార్థులతో 150 నెంబర్ ఫార్మేషన్ మరియు ఎన్ సీ సీ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

ప్రతి క్లాసులో విద్యార్థులు వందేమాతరం ఆలపిస్తూ దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా పాఠశాలలో డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ వందేమాతర గీతం భారత ఆత్మను ప్రతిబింబించిన నినాదం. 'అమ్మ' అన్న పిలుపులోని ఆప్యాయత, ప్రేమ, భక్తి కలగలసిన ఈ సంక్షిప్త కావ్యం కేవలం ఒక పాట కాదు. అది ఒక జాతిని మేల్కొలిపిన శక్తి. ఆధ్యాత్మికవేత్తలు దీన్ని 'సాక్షాత్తు ఋషి వాక్కు'గా విశ్లేషిస్తే, ఉద్యమకారులు దీన్ని "పోరాట స్ఫూర్తికేంద్రం" గా పరిగణించారు. దేశమాతకు అంకితమైన ఆ సమర నినాదానికి నేటికి 150 ఏళ్లు పూర్తయ్యాయి అని తెలియజేశారు. తీసుకుని రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గీతం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చింది. సామాన్యులనూ సమరయోధులుగా మార్చింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు, సి ఆర్ ఓ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కల్లూరు మున్సిపాలిటీలో ఘనంగా వందేమాతరం వేడుకలు

**కల్లూరు నవంబర్ 07(జనంసాక్షి)** జాతీయ గీతం 'వందేమాతరం' 150 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా కల్లూరు పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ మేనేజర్ నంది శెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతు వందేమాతరం గీతం భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణను, ఐక్యతను కలిగించిన గీతం అన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చంద్రచటర్జీ రచించిన 'వందేమాతరం' పాట మొదట ఆనందమఠ్ నవలలో చోటు దక్కించుకుంది. దేశాన్ని స్వాతంత్ర్య దిశగా నడిపించే ఉద్యమానికి ఈ గీతం ఎనలేని ప్రాధాన్యతను పొందింది. భారత జాతీయ గీతంగా దీనికి ప్రాముఖ్యత లభించడమేకాక, సమాజంలో మన, దేశభక్తి భావాలను రగిలించేలా చేసింది, అని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయం ఉన్నతాధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పౌరులు ఐక్యతగా కలసి వందేమాతరం గీతాన్ని ఆలాపించారు. మన మనుషులందరికీ దేశభక్తి, ఐక్యత విలువలు తెలియజేసే ఈ గీతాన్ని ప్రతిరోజూ తలుచుకోవాలి, అని మేనేజర్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న







**మధిర, నవంబర్ 7 (జనంసాక్షి)** మధిర పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు రంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినందించారు. అన్నదానకార్యక్రమానికి ఊటుకూరు వేణుగోపాలరావుగారు, ధర్మపత్ని స్వరాజ్యలక్ష్మి , దొడ్డ వెంకట నారాయణ , ధర్మపత్ని పద్మావతి , కుమారుడు శ్రీ హర్ష వైభవ్, కుమార్తె బృందావైభవి, మన్నేపల్లి వీర వరప్రసాద్ జ్ఞాపకార్థం ధర్మపత్ని రత్నకుమారి కుమారుడు మన్నేపల్లి శరత్ కుమార్ , తుమ్మలపూడి వినయ్ కుమార్ జ్ఞాపకార్థం సందర్భంగా తుమ్మలపూడి కృష్ణమూర్తిగా, ధర్మపత్ని అచ్యుత కుమారి , తుమ్మలపూడి నవీన్ కుమార్, దళపతి రజిని ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు ప్రసాదరావు, కపిలవాయి జగన్మోహన్ రావు,చారు గుండ్ల నరసింహమూర్తి, మిరియాల వెంకటరమణ గుప్తా,కాజా చక్రధర్ రావు, కొల్లా శ్రీనివాసరావు, బవిరిశెట్టి సాంబశివరావు,పల్ల పోతు గోపాలకృష్ణమూర్తి, నేరెళ్ల శ్రీనివాసరావు, వేముల నవీన్ కుమార్, కోనా శ్రీనివాసరావు, జల్లా రాధాకృష్ణమూర్తి,కొత్త మాసు రామారావు, పెరుమాళ్ళ వెంకట సత్యనారాయణ, డోకుపర్తి జగన్మోహిని తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

## మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి

ఆయన మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజలు కూడా ముందుకు రావాలని,ప్రతి ఇంటి ముందే పరిశుభ్రత ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వడం ద్వారా పట్టణం అందంగా, ఆరోగ్యవంతంగా ఉంటుందని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో స్వచ్ఛత, పచ్చదనం, నీటి పరిరక్షణ వంటి అంశాలపై మున్సిపల్ శాఖ క్రమం తప్పకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ జానపాటి నాగయ్య,గౌసుద్దీన్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్,టీఎంసీ శ్వేత, వార్డ్ ఆఫీసర్ పల్లపు నరేష్, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, వార్డు అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# కానిస్టేబుళ్ల పై దాడి చేసిన నిందితుల అరెస్ట్

**నల్లగొండ, నవంబర్ 7( జనం సాక్షి)** విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్ల పై దురుసుగా ప్రవర్తించి, దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేసిన చండూరు పోలీస్,చండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ నవంబర్ 4,2025న రాత్రి ఇద్దరు కానిస్టేబుల్ లు గస్తీ తిరుగుతుండగా అర్ధ రాత్రి సమయంలో భవానీ ఫంక్షన్ హాల్ ప్రక్కన మద్యం బాటిల్ లతో ఉన్న 1.కారింగు క్రాంతి కుమార్ తండ్రి యాదయ్య, 2. మహమ్మద్ సాజిద్ బాబా తండ్రి అహ్మెద్, 3. మహమ్మద్ నాసర్ పాషా తండ్రి గౌస్ మియా అను ముగ్గురు వ్యక్తులను చూసి విధి నిర్వహణలో ఉన్న పోలీస్ లు వారిని అక్కడి నుండి వెళ్లిపోవాలి అని సూచించగా సదరు వ్యక్తులు పోలీస్ వారిపై దురుసుగా ప్రవర్తించి, దుర్భాశలాడుతూ దాడి చేశారు, ఇట్టి విషయం మీద కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు చండూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి ఈ రోజు ఆ ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# వందేమాతర గీతం ప్రాముఖ్యత చాటి చెప్పేందుకే సామూహిక గీతాలాపన

## అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో గీతాలాపన కార్యక్రమం

**పినపాక, నవంబర్ 07(జనంసాక్షి):** వందేమాతరం గీతం ప్రాధాన్యతను చాటి చెప్పేందుకే సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తహసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, సిఐ వెంకటేశ్వరరావు లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంకిమ్ చంద్ర ఛటర్జీ వందే మాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం ఉద్యోగులతో కలిసి వందేమాతరం గీతాన్ని సామూహిక గానం చేశామన్నారు. అంతేకాక పలు ప్రైవేట్ ,ప్రభుత్వ కార్యాలయాలలో, అన్ని పాఠశాలల్లో వందేమాతరం గీతం ఆలాపన చేశారు. అనంతరం తహసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు ఈ గీతం ఎంతగానో దోహదపడుతుందని, వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని తెలిపారు.



# చంద్రుగొండలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

## తెదాపా మండల అధ్యక్షులు వారాధి సత్యనారాయణ

**చంద్రుగొండ, నవంబర్ 7 (జనంసాక్షి):** చంద్రుగొండ మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం (సిసిఐ) తిరిగి ఏర్పాటు చేయాలని, మార్కెట్ యార్డును శుభ్రపరచి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని, పత్తి,ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చాపలమడుగు వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు మండల తాసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. రైతులు ప్రతి క్వింటాకు కనీస గిట్టుబాటు ధరగా పత్తికి రు 10,000, ధాన్యానికి 'ఏ ' గ్రేడ్‌కు ?3,900, 'బి ' గ్రేడ్‌కు రు 3,700 మద్దతు ధర ఇవ్వాలని కోరారు. మార్కెట్ యార్డులో వే బ్రిడ్జి లేకపోవడంతో వెంటనే నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రుగొండ మండలంలో సాదా బైనామ, వారసత్వ భూములకు వెంటనే మంజూరులు చేయాలని, ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రభుత్వ భూములపై పట్టా హక్కుల హామీని అమలు చేయాలని, ఎస్సీ, బీసీ, ఓసీ, ముస్లిం రైతులకు భూమి యాజమాన్య హక్కులు కల్పించాలని కోరారు. వ్యవసాయేతర భూములకు ఇంటి పన్ను రసీదులు, స్వామిత్ర యాజమాన్య హక్కు పత్రాలు ఇవ్వాలని విన్నవించారు. సీతయ్యగూడెం ప్రాజెక్టు అలుగు, బ్రిడ్జి, కాలువలను పునరుద్ధరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం



పార్టీ మండల కమిటీ, తెలుగు రైతు మండల కమిటీ సభ్యులు వారాధి సత్యనారాయణ, చాపలమడుగు వెంకటేశ్వర్లు, బి. పరమేశ్వర రావు, కిలారు ప్రసాద్, చిరుమామిళ్ల కిరణ్, సిహెచ్. కిరణ్, బి. విజయలక్ష్మి, కొదుమూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఉద్యోగులకు పిఆర్సి వెంటనే ప్రకటించాలి

○ పెండింగ్ బిల్స్ ను వెంటనే చెల్లించాలి..

○ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి..

**బూర్గంపహాడ్ నవంబర్ 07 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఉపాధ్యాయ ఉద్యోగులకు పిఆర్సి వెంటనే ప్రక టించాలని, పెండింగ్ బిల్స్ ను వెంటనే చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అన్నారు. బూర్గంపహాడ్ మండలం జిల్లా పరిషత్ పాఠశాల ఉన్నత పాఠశాల సారపాకలో ఉపాధ్యాయులను ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడారు. రాష్ట్రంలో పదవి విరమణ చెందిన ఉపా ధ్యాయ ఉద్యోగుల గవర్నమెంట్ పెన్షనరీ బెనిఫిట్స్ రెండు సంవత్సరాల పైగా పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెన్షనరీ బెనిఫిట్స్ రాకపోవడం వల్ల పదవీ విరమణ చెందిన ఉపాధ్యా యులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని ఆయనన్నారు. అదే విధంగా పెండింగ్లో ఉన్న ఐదు డి ఎ లు వెంటనే చెల్లించాలని, పిఆర్సిని మంచి ఫిట్మెంట్తో వెంటనే ప్రకటించి అమలు చేయాలని ఆయనన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎం సత్యనారాయణ, ఎస్ శైలజ, ఎస్ విజయ్ కుమార్, స్థానిక మండల నాయ కులు టీఎస్ ప్రసాద్, సిహెచ్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు విరజ, డి.సత్య నా రాయణ, ప్రభాకర్, వేదవ్యాస్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి ఆర్థిక సాయం అందజేసిన నేస్తం ట్రస్ట్



**బూర్గంపహాడ్ నవంబర్ 07 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంజనాపురం గ్రామానికి చెందిన బాధితుడు షేక్ ఖాసీం కు రూ 8,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఖాసీం కూలీ పనులు చేసుకునే నిరుపేద కుటుంబం, ఇతనికి భార్య, కుమారుడు, కుమార్తె, తల్లి వున్నారు. గత నెల రోజుల క్రితం తమ్ముడు చనిపోవడంతో మనస్థాపం కు గురైన ఖాసీం అనారోగ్యంగా ఉన్న కానీ పట్టించుకోలేదు. దీనితో తన ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకు వెళ్ళారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించగా గుండె, ఊపిరితిత్తులు సం భదిత వ్యాధులతో సరిగా శ్వాస తీసుకోలేక పోతున్నాడని వెంటనే వెంటిలేటర్ పై చికిత్సా అందించాలని, సుమారుగా 6 లక్షలు వరకు ఖర్చు అవుతుందని చెప్పారు. దీనితో కుటుంబ సభ్యులు దిక్కు తోచని పరిస్థితి లో ఉండగా, వారి పరిస్థితి తెలిసిన గ్రామస్తులు తమ వంతు సహకారం అందించడంతో పాటుగా ఆపదలో వున్న ఖాసీం కు సహాయార్థం అని ఒక వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటు చేసారు. ఈ విషయం గ్రామస్తులు మా నేస్తం ట్రస్ట్ దృష్టికి తీసుకురావడంతో ఖాసీం ఆరోగ్య పరిస్థితి గురించి అతని స్నేహితులను వివరణ కోరగా ఆరోగ్య పరిస్థితి ఇంకా ఏమి మెరుగు పడకపోవడంతో ప్రయివేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించె స్తోమత లేక భద్రాచలం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో జాయిన్ చేశారని చెప్పడం జరిగింది. గ్రామస్తుల సహకారం తో పాటుగా, అప్పు తెచ్చి మరి వైద్యం చేయిం చిన కాని తన కుమారుడు చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న షేక్ అభిదాను, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున రూ. 8,000 ఆర్థిక సహాయంను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి, గౌరవ సలహాదారులు సంకా సురేష్, సభ్యులు ఆవుల నాగార్జున, డి బాలనారాయణ రెడ్డి, గ్రామస్థులు ఆరుట్ల రాఘవ చారి పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య

### వ్యవసాయ పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక బలవన్మరణం



**చౌటుప్పల్ నవంబర్ 7 (జనం సాక్షి)**
పంట నష్టం,అప్పుల భారంతో మనస్తాపానికి గురైన ఓ రైతు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన అంకిరెడ్డిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న ఆ కుటుంబంలో ఈ సంఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఇటికాల ఉపేందర్ రెడ్డి (43) తొమ్మిది ఎకరాల భూమిలో పత్తి పంట వేశారు. ఈ సాగు కోసం ఆయన తన భార్య ఇటికాల ఉమాతో కలిసి బంగారం తాకట్టు పెట్టి గోల్డ్ లోన్ తీసుకుని పెట్టుబడి పెట్టారు. అయితే, ఈ సంవత్సరం కురిసిన అకాల వర్షాల కారణంగా పత్తి పంట పూర్తిగా దెబ్బతిని, తీవ్ర నష్టం వాటిల్లింది. పంట చేతికి రాకపోవడంతో, చేసిన అప్పులను ఎలా తీర్చాలో తెలియక ఉపేందర్ రెడ్డి కొద్ది రోజులుగా తీవ్ర మానసిక ఆందోళనతో బాధపడుతున్నారు. గురువారం రాత్రి 9 గంటలకు కుటుంబ సభ్యులు అందరూ భోజనం చేసి పడుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఇంటి వరండాలోని స్లాబ్కు తాడుతో ఉరి వేసుకుని ఉపేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథ కుమార్ తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు..

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

**పినపాక, నవంబర్ 07(జనం సాక్షి):**
పినపాక మండలంలో రహదారులు పాడై ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రస్తుత అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపుతో పినపాక మండల వ్యాప్తంగా సీతంపేట, పొట్లపల్లి, జానంపేట తో పాటు వివిధ ప్రాంతాలలో నాయకులు నిరసన తెలియజేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. జిల్లాకు వస్తున్న నిధులు ఏమవుతున్నాయో చెప్పాలని ప్రశ్నించే గొంతుకులపై దాడులు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

## ఓపెన్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**పినపాక, నవంబర్ 07(జనం సాక్షి):**
విద్యార్థులు, స్థానిక ప్రజలు ఆరోగ్యం కోసం ఓపెన్ జిమ్ కంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పినపాక మండలం ఈ.బయ్యారం పంచాయతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ను ఆయన ప్రారంభించారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం వ్యాయామం అలవాటు చేసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ నాయకులు కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సంకీర్త్, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ నాగయ్య, పీడీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రామారావుపై దాడి అంటే ఎర్ర జెండాపై దాడి

○నాటి జలగం వెంగళరావు రోజులు వస్తున్నాయేమో

○అధికారంలో ఉన్నవారు ఓటమి భయంతోనే హత్యలు చేస్తారు

○న్యూ డెమోక్రసీ ఏపీ రాష్ట్ర కార్యదర్శి గాదే మాధవరెడ్డి

**చింతకాని, నవంబర్ 07(జనంసాక్షి)**
చింతకాని మండల పరిధిలోనే పాతర్లపాడు గ్రామంలో హత్యకు గురైన సిపిఎం రాష్ట్ర నాయకులు, పాతర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావు కుటుంబాన్ని శు క్రవారం గాదె మాధవరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సామినేని రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975 వరకు తాను రామారావు కలిసి ప్రజా ఉద్యమాలలో పనిచేశామన్నారు. 1975 తర్వాత కొన్ని సందర్భాలలో మాత్రమే తామిద్దరం కలుసుకున్నామన్నారు. రైతు ఆత్మహత్యల సందర్భంగా రాష్ట్ర కేంద్రంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనల సందర్భంగా కలుసుకున్నామన్నారు. సామినేని రామారావు కు రైతు సమస్యలపై అపారమైన అనుభవం ఉందన్నారు. సామినేని రామారావు హత్య చాలా బాధాకరం, విచారకరం అన్నారు. కమ్యూనిస్టులు ప్రజలకు న్యాయం చేస్తారు తప్ప అన్యాయం చేయరు అన్నారు. అటువంటి కమ్యూనిస్టు నాయకులను హత్యలు చేయడ అంటే ప్రజలను ప్రజలను హత్య చేయడమే అన్నారు. రామారావుని హత్య చేసిన వారు దమ్ము ధైర్యము ఉంటే తామే చేశామని ప్రజల ముందుకు వచ్చి ఒప్పుకోవాలన్నారు. కమ్యూనిస్టులు ఏది చేసినా ప్రజల కోసమే చేస్తారన్నారు. కమ్యూనిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలది, ప్రజలదేనన్నారు. కమ్యూనిస్టులపై దాడి చేయటమంటే వ్యవస్థలపై దాడి చేయడమే అన్నారు. సామినేని రామారావు హత్య నాటి జలగం వెంగళరావు నియంత్రత్వ పోకడలు ముందుకు వస్తున్నాయోమోనని ఆందోళన కలిగిస్తుంది అన్నారు. అధికారంలో ఉన్నవారు ఓటమి భయంతోనే ఇటువంటి హత్యలకు పాల్పడతారన్నారు. వాస్తవాలు ఆలస్యమైన కచ్చితంగా వెలుగులోకి వస్తాయన్నారు. వారికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదు అన్నారు. జలగం వెంగళరావు పచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకి అన్నారు. సామినేని రామారావు ఏ ప్రజా వ్యతిరేక పని చేశారని హత్య చేశారో హంతకులు సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే కమ్యూనిస్టులు ఐక్య పోరాటాలు చేయవలసిన వాతావరణం కనిపిస్తుంది అన్నారు. ఎర్ర జెండాను కాపాడుకోవాల్సిన అవసరం ప్రజల పైనే ఉందన్నారు. అది ప్రజల బాధ్యత కూడా. రామారావు ను హత్య చేసింది ఎవరో గ్రామస్తులకు తెలుసునని ప్రస్తుతం భయంతో సత్యం బయటికి రాకపోయినా ఆలస్యంగా నైనా అది ప్రజల నోట నుంచి బయటకు వస్తుంది అన్నారు. రామారావు హత్యపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని లేకపోతే ప్రజలే తగిన



సమయంలో తగిన విధంగా సమాధానం చెబుతారని హెచ్చరించారు. ఆయన వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, మండల కార్యదర్శి రాచబంటి రాము, సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు, కొండ్రు జానకిరామయ్య, గద్దం కోటేశ్వరరావు, కాటబత్తిని వీరబాబు, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలి

బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్, పెట్రో కార్ డ్యూటీలో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా, జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. వారివెంట ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో మాత్రమేసాధ్యం

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాజకీయంగా వేడెక్కిస్తుంది.అధికార కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు అగ్నిపరీక్ష గా మారింది. కేవలం మూడు రోజుల్లో మాత్రమే ప్రచారం ముగియనుండగా అధికార ప్రతిపక్షాల మధ్య ప్రచార హోరు విమర్శల కొనసాగుతూ ఉంది.అన్ని పార్టీల ముఖ్య నేతలు జూబ్లీహిల్స్ ప్రచారంలో నిమగ్నమయ్యారు.ఈ నేపథ్యంలో ఇల్లందు నియోజకవర్గము నుండి ఎమ్మెల్యే కోరం కనకయ్య, కామేపల్లి మాజీ జెడ్పీటిసి మేకల మల్లి బాబు యాదవ్,జిల్లా కాంగ్రెస్ నాయకుడు షేక్ ఫతే మహమ్మద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ,కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఓటు వేయాలని ఎందుకు ఓటెయ్యాలి అనే విషయాన్ని ప్రజల్లోకి ప్రచారం ద్వారా తీసుకెళ్లటం జరిగింది.శుక్రవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో రెహమత్ నగర్,బోరబండ కృష్ణానగర్,ఎర్రగడ్డ ఏరియా లో జరిగిన ప్రచారం సందర్భంగా వారు మాట్లాడుతూ నవీన్ యాదవ్ గెలుపు సునాయాసమని, గెలుపును ఆపే శక్తి ఎవరికీ లేదని, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, నవీన్ యాదవ్, వారి తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు,కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తోటకూరి శివయ్య ధనియాకుల హనుమంతరావు,దేగల రాజు,వేల్పుల కుమార్, మూల మధుకర్ రెడ్డి, వీరబాబు,గుజ్జర్లపూడి రాంబాబు, రేళ్ల పద్మ,,నల్లమోతు లక్ష్మయ్య,ముసలయ్య రంగారావు తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా వందేమాతర గీతాలాపన



**బోనకల్ ,నవంబర్ 07 (జనంసాక్షి):** బోనకల్ మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు పాఠశాలలు, ప్రైవేటు విద్యాసంస్థలలో, గ్రామపంచాయతీ ఆఫీసుల లో అన్నిచోట్ల వందేమాతర గీతం 150వ జయంతి సందర్భంగా గీతాలాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు వందేమాతర గీతం 150వ జయంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన వందేమాతర గీతాన్ని ఆలపించటం జరిగింది.

వందేమాతరం గీతం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు. వారు మాట్లాడుతూ బకింగ్ చంద్ర చట్టోపాధ్యాయ్ వందేమాతర గేయాన్ని 1870 ప్రాంతంలో సంస్కృతం మరియు బెంగాలీ భాషల మిశ్రమంలో రాశారు. వందేమాతరం అంటే తల్లికి వందనం భరతమాతకు అర్పించిన ఒక గాఢమైన గౌరవం ప్రేమ మరియు దేశభక్తి గేయం. తరువాత ఆయన ఈ గేయాన్ని తన ఆనందమఠం గ్రంథములో 1882 వ సంవత్సరంలో ప్రచురించారు. మహాకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వందేమాతరం గేయంలో గాఢతను గుర్తించాడు, 1896 కలకత్తాలో భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ఠాగూర్ స్వయంగా వందేమాతరం గేయా నికి బాణీ కట్టి ఆలపించాడు. బకింమ్ చంద్ర చటర్జీ (1895) మరణానంతరం ఈ గేయం ఆవశ్యకతను దేశం అర్థం చేసుకుంది. 1905 లో బెంగాల్ విభజన సమయంలో ఇది స్వదేశీ ఉద్యమానికి చిహ్నంగా మారింది. 1950 జనవరి 24 న భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ గీతాన్ని జాతీయ గేయం హోదాను ఇస్తున్నట్లు అధికా రికంగా ప్రకటించారు. స్వాతంత్ర ఉద్య మంలో ఒక విప్లవ గేయం లా ప్రజలకు చేరువైంది. భారతీయులు ఎవరు కలిసిన వందేమాతరం నినాదంతో పలకరించు కునేవారు అని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు జోనాథన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, యు డి సి మదర్ సాహెబ్, ఎల్ డి సి జస్వంత్ ,రికార్డ్ అసిస్టెంట్ బుజ్జమ్మ, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## లాల్య తండాలో సిపిఎం పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలను పూర్తి చేసుకున్నారు

సిపిఎం పార్టీ గద్దెను ప్రారంభించి జెండాను ఆవిష్కరించిన వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్ర నాయక్

డివిజన్ కమిటీ కార్యవర్గ సభ్యుడు మెరుగు సత్యనారాయణ

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి

డివిజన్ కమిటీ సభ్యుడు బాదావత్ శ్రీను నాయక్

**కామేపల్లి,నవంబర్ 7 (జనంసాక్షి):** కామేపల్లి మండల పరిధిలోని లాల్య తండా గ్రామంలో సిపిఎం పార్టీ కార్యకర్తలు నిర్మించిన నూతన గద్దెను ప్రారంభించారు. కొబ్బరికాయలు కొట్టారు సిపిఎం పార్టీ నాయకులు అజ్మీర సక్రు జెండా ఆవిష్కరిం చారు అనంతరం లావుడియా రవి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథులుగా సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాల్య తండాలో సిపిఎం పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ గద్య కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగింది.లాల్య తండాలో అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి కొన్ని హక్కుల సాధించుకోవడం జరిగింది రాష్ట్రంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని ప్రజలను ఆదుకోవాలని వారు అన్నారు.రైతులను కేంద్ర ప్రభుత్వం బిజెపి నానా ఇబ్బందుల గురి చేస్తుందని రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని పత్తి పంటను సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని పత్తి కింటా కి 10000 రూపాయలు ఇవ్వాలని అర్హులైన వారందరికీ రేషన్ షాపుల ద్వారా 16 రకాల వస్తువులను అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి డివిజన్ కమిటీ సభ్యులు బాదావత్ శ్రీను లావుడియా రామ మండల కమిటీ సభ్యులు ఆడప్ప ఉపేందర్ గుండా వెంకట్ రెడ్డి మండల గ్రామ శాఖ కార్యదర్శి లావుడియా వీరన్న ఏన్నూర్ మండల నాయకులు సత్యనారాయణ రెడ్డి షేక్ జానీ అజ్మీర నవీన్ లావుడియా గిరిధర్ రమేష్ లక్పతి తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి బోనస్ కోసం ఎంతో కష్టపడ్డా

### మాదాసు కొలయ్య



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మొదటి సారిగా వర్షాకాలం పంటకు బోనస్ రావడంతో గత యాసంగి పంటకు కూడా వస్తుంది అనే ఆశతో కొనుగోలు కేంద్రంలో 199 క్వింటాలు ధాన్యాన్ని అమ్ముకున్న వాటికి 99500 రూపాయలు వస్తాయి అని ఎంతో ఆశ పడినా కానీ ఇంత వరకు రాలేదు.వేసవి కాలం కూడా వర్ష కాలం మాదిరిగా ప్రతి రోజు వర్షాలు వస్తుండటంతో 15 వేలు రూపాయలు పెట్టి నల్ల పట్టాలు కొనుగోలు చేసిన ఇంటి దగ్గర ధాన్యం ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి అదనపు రవాణా ఖర్చులు పెట్టి ధాన్యాన్ని తరలించడం చాల ఖర్చు పెట్టడం జరిగింది.అయిన బోనస్ మాత్రం రాలేదు.

## ఈ సారి అయిన బోనస్ వచ్చేనా

### రైతు దండి అప్పయ్య



గత వర్ష కాలంలో బోనస్ వచ్చింది కానీ మధ్యలో యసంగి వరి పంటకు బోనస్ ఇంత వరకు రాలేదు ఈ సారి వర్ష కాలం పంటకు బోనస్ ఇస్తాము అని ఒక్క ప్రజా ప్రతినిధి కానీ సంబధిత అధికారాలు ఎక్కడ కూడా బోనస్ ప్రకటన చేయలేదు.దీనితో కొంత మంది రైతులు యాసంగిలో బోనస్ రాలేదు ఇప్పుడు ఏ విధంగా వస్తుంది అని అనుమానాలతో పలుపురు రైతులు సతమతమౌతున్నారు ఇప్పటికే అయిన రైతులకు బోనస్ వస్తుంది అని అధికారులు ప్రకటించి వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులు దగ్గర నుండి ధాన్యం కొనుగోలు చేసి గత యాసంగి పంట ఇప్పుడు వర్ష కాలం పంటకు ఒకే సారి బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలి.

# గ్రామీణ వైద్యులపై దాడులు ఆపండి



**కల్లూరు నవంబర్ 07(జనంసాక్షి)**

గ్రామాలలో నివాసం ఉంటూ నిత్యం ప్రజల అందుబాటులో ఉండి అనారోగ్యాల పాలైన ప్రజలకు తక్కువ ఖర్చుతో ప్రథమ చికిత్స నిర్వహిస్తున్న గ్రామీణ వైద్యులపై జరుగుతున్న దాడులు ఆపాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కల్లూరు పట్టణంలో జరిగిన గ్రామీణ వైద్యుల సేవా సంఘం ప్రథమ మండల మహాసభ మండల అధ్యక్షులు మత్తి గోపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కార్యక్రమంలో పాల్గొన్న షేక్ సలీం ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. పట్టణాల్లోని ప్రవేట్ హాస్పిటల్స్ కు ప్రజలకు అనుసంధానంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వారి యొక్క తోడ్పాటు ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ధరిశెట్టి లక్ష్మయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకపోతుల లాలేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజబోయిన ప్రసాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు రొంటే రామలింగం జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి సత్యనారాయణ జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు మరీదు పుల్లారావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుప్పతీ ఆదినారాయణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేశవపట్నం వెంకటేశ్వర్లు జిల్లా ప్రచార కార్యదర్శి బెల్లంకొండ చిన్న భాస్కర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంద రాము జిల్లా కోశాధికారి గన్నవరపు రాజా చారి తదితరులు పాల్గొన్నారు.



### 150 ఏళ్లు పూర్తి చేసుకున్న

# వందేమాతర గీతం

## తుంగతుర్తిలో విద్యార్థులతో భారీ ర్యాలీ

**తుంగతుర్తి నవంబర్ 7 (జనంసాక్షి) :**

భారత జాతీయ గేయమైన వందేమాతరం, ను రచించి నేటికీ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం తుంగతుర్తి మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపై విద్యార్థులచే జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ బొమ్మ వద్ద సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ మేరకు పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో వందేమాతరం గేయం ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి సామాన్యులను సమరయోధులుగా మార్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానంద్, జిల్లా పరిషత్ తుంగతుర్తి వ్యాయామ ఉపాధ్యాయులు యాకయ్య, శ్రీ విద్యా భారతి పాఠశాల ఉపాధ్యాయులు అంబటి రమేష్, సురేష్ స్థానిక ఎస్సై ఆర్ క్రాంతి కుమార్, తో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మందడపు అప్పయ్య మృతికి సిపిఎం సంతాపం

**మధిర, నవంబర్ 7 (జనంసాక్షి):**

మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన మందడపు అప్పయ్య ( 85) సిపిఎం పార్టీ సానుభూతిపరులు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు.విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ బృందం సందర్శించి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులకు తమ ప్రగాసానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు మాజీ సర్పంచ్ ఉపేంద్ర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి షేక్ వద్దండి సాహెబ్ పార్టీ మండల కమిటీ సభ్యులు గౌరరాజు ధనలక్ష్మి మహిళ శాఖ కార్యదర్శి గుండ్లపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పై చర్చకు సిద్ధమా..

## బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి..

**బూర్గంపహాడ్ నవంబర్ 07 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- పినపాక నియోజకవర్గ అభివృద్ధి, బూర్గంపహాడ్ మండల అభివృద్ధిపై పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు చర్చకు సిద్ధమా అని కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి సవాలు విసిరారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం తమ పార్టీ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాత నుంచి సోషల్ మీడియా వేదికగా తమ పార్టీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పై అవాకులు చవాకులు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రజల ఓట్ల తో గెలిచిన పాయం ను విమర్శించే అర్హత నీకు లేదని, అభివృద్ధిపై ఎప్పుడైనా చర్చకు సిద్ధమని ఆ చర్చలో తానే పాల్గొంటానని, అభివృద్ధిపై బహిరంగ చర్చ లో తేల్చుకుందామని సవాల్ చేశారు. గత ఐదేళ్లలో చేయలేని అభివృద్ధి 20 నెలల్లో తమ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేసి చూపించారని తెలియజేశారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**



వినియోగదారుల మన్ననలను పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు శెనగాని రాంబాబు గౌడ్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ హైదరాబాదీ అమృతుల్య టీ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడారు.పెద్ద పెద్ద నగరాలకు ధీటు గా అభివృద్ధి చెందుతున్న సూర్యాపేట పట్టణంలో శ్రీ హైదరాబాదీ అమృతుల్య వారి టీ,స్నాక్స్ ను కస్టమర్లకు అందించి ఆదరణ పొందాలని అన్నారు.యువత వ్యాపార రంగంలో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ సయ్యద్, షేక్ సలీమ్,ముజీబ్ మౌలానా, గాలిబ్ మౌలానా, చోటు, ఎలుగూరి రవి, గోలి రాంరెడ్డి, ఘనీ, మణి,అశోక్, చందు, నాని తదితరులు పాల్గొన్నారు.

# లో వోల్టేజీ పరిష్కారానికి త్రీ పేజ్ విద్యుత్ సరఫరా ప్రారంభం

**కల్లూరు నవంబర్ 07 (జనంసాక్షి)**

ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సియండి వారి ఆదేశానుసారం రాబోవు వేసవిని దృష్టిలో పెట్టుకొని వేసవి విద్యుత్ కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా లో వోల్టేజీ సమస్య పరిష్కారానికి త్రీ పేజ్ విద్యుత్ సరఫరాను శుక్రవారం ప్రారంభించారు. కల్లూరు విద్యుత్ సెక్షన్ లోపరిధిలో ఏనారాయణపురం గ్రామం లో. లో ఓల్టేజి సమస్య పరిష్కార నిమిత్తమై ఏర్పాటు చేయబడిన 11కెవి లైన్ త్రీ పేస్100కెవిఎ ట్రాన్స్ఫా ర్మర్ విద్యుత్ లైను కు విద్యుత్ సరఫరా ఇచ్చి గ్రామానికి త్రీ పేజ్ లైను విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఖమ్మం సర్కిల్ పర్యవేక్షణాధిరి ఇనుగుర్తి శ్రీనివాచారి సత్తుపల్లి డివిజనల్ ఇంజనీర్ లునావత్ రాములు పెనుబల్లి సహాయ డివిజనల్ ఇంజనీర్ సతీష్ కల్లూరు సహాయ ఇంజనీర్ వెంకట్ విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు. రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని 100కెవిఎ ట్రాన్స్ఫా ర్మర్ 3ఫేజుల విద్యుత్ లైను ఏర్పాటు చేసి నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.



### స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో

# వందేమాతర గేయ150వ సంవత్సర వేడుకలు

**ఖమ్మం, (జనంసాక్షి):**

స్థానిక శ్రీనగర్ కాలనీ రెజొనెన్స్ స్కూల్ లో స్వాతంత్ర్య సమరంలో ఒక మంత్రంగా భారత జాతిని చైతన్యవంతంగా చేసిన వందేమాతర గేయం నేటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వందేమాతర గేయ ఆలాపన చేసి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని వందేమాతర జాతీయ గేయాన్ని ఆలాపన చేసిన తదనంతరం మాట్లాడుతూ వందేమాతర గేయం బ్రిటీష్ సామ్రాజ్యవాదుల నిరంకుశ పరిపాలన నుండి భరతమాతకు స్వేచ్ఛను కల్పించుటకు భారతజాతి సమైక్యత కొరకు ఒక మంత్రంగా పనిచేసిందని తెలియజేస్తూ బకించంద్ర చటర్జీకి జరిగిన ఒక అవమానానికి ప్రతిఘటనగా భరతమాత గొప్పతనాన్ని కీర్తిస్తూ జాతిని సమైక్యపరిచేలా తన ఆనంద్ మఠ్ బెంగాలీ నవలలో సంస్కృత భాషలో నవంబర్ 7, 1875లో బంకించంద్ర ఛటర్జీ వందేమాతర గేయం రాశారని భారత రాజ్యాంగ పరిష్యత్తుచే 1950లో జాతీయగేయంగా తీర్మానించబడి భారత ప్రభుత్వంచే ఆమోదించబడిరదని తెలియజేశారు. వందేమాతర గేయ, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణ ఉన్నత విలువలతో కూడిన విద్యలను అభ్యసించి దేశాభివృద్ధికి పాటుపడాలని దేశ ఔన్నత్యాన్ని ఛాటిచెప్పాలని విద్యార్థులకు తెలియజేసి సామాజిక బాధ్యతతో విద్యార్థుల అభివృద్ధే దేశాభివృద్ధిగాస్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ చక్కటి ప్రణాళికతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలియజేసి అందరికి 150వ జాతీయగేయ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



### శ్రీ ఎల్లమ్మ అమ్మవారి సన్నిధిలో

# ప్రత్యేక పూజలు

**కనగల్, నవంబర్ 7 (జనంసాక్షి)**

మండలంలోని ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి సన్నిధిలో కార్తీక మాసం శుక్రవారం రోజున భక్తులు అధిక సంఖ్యలో ఆలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేసి ముక్కులను తీర్చుకున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ సతీమణి జూలూరి ఇందిరా శ్రీనివాస్ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె చేతుల మీదుగా దర్శనం కోసం వచ్చిన భక్తులకు కార్తీక వాయి నాలు ఈవోఅంబటి నాగిరెడ్డి ఇప్పించారు. ఆలయ అర్చకులు కుంకుమార్చన చేసి అమ్మవారి శేష వస్త్రములు, చీర సారె, శాలువాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి,, ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కుసం ఉపేందర్ రెడ్డి, రాజయ్య, ఆలయ ప్రధాన అర్చకులు నాగో జు మల్లాచారి, గాదె దామోదర్ రావు, శ్రీనివాసాచారి,సిబ్బంది సిహెచ్ శ్రీకర్, తదితరులు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో 15 గొర్రె పిల్లలు మృతి



**చందంపేట నవంబర్ 7 జనంసాక్షి:**

చందంపేట మండలంలోని యల్మలమంద గ్రామపంచాయతీ పరిధిలో చాపల్గేట్ లో గురువారం రాత్రి 9 గంటలకు చిరుత దాడి చేసి 15 గొర్రె పిల్లలను చంపేసింది.గొర్రెల కాపరి కేతావత్ హర్యా తెలిపిన వివరాలివి. గ్రామానికి చెందిన హర్యా గొర్రెలను మేతకు తీసుకెళ్లి సాయంత్రం తన పాకలో వదిలాడు. అన్నం తిని వచ్చే సరికి చిరుత దాడి చేసి 15 గొర్రె పిల్లలను చంపింది. వెంటనే గొర్రెల కాపరి గమనించి కేకలు వేయడంతో సంఘటన స్థలానికి తండా ప్రజలంతా వచ్చి కేకలు వేయడం తో అక్కడి నుండి చిరుత పారిపోయింది. గొర్రెల మృతితో దాదాపు రూ.90 వేల ఆస్తినష్టం వాటిల్లినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం పరంగా ఆర్థిక సాయం అందేలా ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవాలని గొర్రెల కాపరి కోరుతున్నారు.



## ఎన్నో ఏళ్ల మంచి నీటి కల ఫలించిన వేళ

**మేళ్లచెరువు( జనంసాక్షి)**

మేళ్లచెరువు మండలం వెంకట్రాంపురం గ్రామంలో డ్రింకింగ్ వాటర్ సదుపాయం లేక చాలా ఏళ్ల నుండి ప్రజలు ఇబ్బంది పడటం గమనించిన యువత, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దగ్గరకు ఈ విషయంను తీసుకెళ్లగా వెంటనే స్పందించి మై హోమ్ సిమెంట్స్ యాజమాన్యానికి చెప్పడం జరిగింది , మంత్రి వర్యులు చెప్పిందే తడవుగా మై హోమ్ ఇండస్ట్రీస్ యాజమాన్యం వారు 7 లక్షల 50 వేలతో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఇందులో స్పెషల్ గా కాయిన్ బాక్స్ ఏర్పాటు చేయడం, కార్డు స్వైప్ చేసి కూడా వాటర్ తీసుకోగలగడం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు మైహోమ్ ప్లాంట్ హెడ్ గారు శ్రీనివాస్ , వారి సిబ్బంది, స్పెషల్ ఆఫీసర్ గోపి , కార్యదర్శి పవన్ , మేళ్లచెరువు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మరియు పెద్దలు, స్థల దాత బేత రాంరెడ్డి , ఇతర గ్రామ పెద్దలు, యువత మరియు మహిళలు పాల్గొనడం జరిగింది, ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వాటర్ ప్లాంట్ తో వెంకట్రాంపురం ప్రజల చిరకాల వాంఛ నెరవేరి అందరూ శుభ్రమైన నీటిని త్రాగి ఆరోగ్యంగా ఉండాలని చెప్పడం జరిగింది, బేత సాయిరెడ్డి మాట్లాడుతూ మా వెంకట్రాం పురం గ్రామ ప్రజలందరి తరపున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , మైహోమ్ యాజమాన్యానికి ఎళ్ళవేళలా కృతజ్ఞులుగా ఉంటామని చెప్పడం జరిగింది.



## విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

### అడిషనల్ కలెక్టర్ కె.సీతారామారావు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అడిషనల్ కలెక్టర్ కె.సీతారామారావు అన్నారు.స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లాలో యువజనోత్సవాలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువకళాకారులకు జానపద నృత్యం,జానపద పాటలు,ఉపన్యాసం, వ్యాసరచన, పోస్టర్ తయారీ, కథా రచన, సైన్స్ మేళా వంటి అంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు.స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని యువత ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ జిల్లా స్థాయి యువజనోత్సవాలలో అన్ని విభాగాలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన వారికి మెమెంటో, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,జిల్లా యువజన, క్రీడల అధికారి బి.వెంకట్ రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వాలీబాల్ సెలక్షన్స్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

ఈ నెల 9న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ వాలీబాల్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి ప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తెలంగాణ సీనియర్ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ కొరకు ఈ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 9న ఉదయం 9 గంటలకు జనన ధ్రువీకరణ పత్రంతో



సెలక్షన్స్ కు హాజరు కావాలని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గద్దం వెంకటేశ్వర్లు సెల్ నెంబర్ 9494444870, సంయుక్త కార్యదర్శి మన్నెం సీతారాంరెడ్డి సెల్ నెంబర్ 9393044274 సంప్రదించవచ్చని తెలిపారు.

## రాష్ట్రస్థాయి క్విజ్ లో రాణించిన తేజ విద్యార్థులు

**కోదాడ,( జనం సాక్షి):**

రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో ప్రతిభ చాటుకున్న తేజ విద్యాలయ విద్యార్థులు. శుక్రవారం గోల్కొండ ఆర్మీ పబ్లిక్ పాఠశా లలో రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలు నిర్వహిం చారు. ఇంటెక్ తెలంగాణ ప్రతినిధి అనురాధ రెడ్డి, క్విజ్ మాస్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ మరియు కల్చరల్ హెరిటేజ్ సంస్థ పాఠశాల స్థాయిలో 7 నుంచి 10వ తరగతి విద్యార్థు లకు భారతీయ చరిత్ర మరియు సంస్కృతి గురించి అవగాహన కల్పించడానికి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 1000 పాఠశాలలు పోటీలో పాల్గొన్నాయి. నాలుగు జోన్లలో నుంచి ఫైనల్ కు నాలుగు పాఠశాలలను ఎంపిక చేయడం జరుగుతుంది. శుక్రవారం జరిగిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో నాలుగు జట్లు ఫైనల్ పోటీలో పాల్గొన్నాయి. హైదరాబాద్ నుంచి శ్రీరాం యూనివర్సిటీ పాఠశాల, వరంగల్ నుంచి మాస్టర్ జీ పాఠశాల, మహబూబ్ నగర్ జిల్లా నుంచి నారాయణపేట జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, సూర్యాపేట జిల్లా నుంచి కోదాడ తేజ విద్యాలయ పాఠశాల ఎంపికయ్యారు.తేజ విద్యాలయ విద్యార్థులు వి. రిషిక , గాయం రేఖశ్రీ జట్టు ప్రతిభ చూపి ద్వితీయ స్థానంలో నిలిచారు. విద్యార్థులకు హైదరాబాద్ డిప్యూటీ కలెక్టర్ కదిరావన్ పళని ట్రోఫీ అందజేయడం జరిగింది. విద్యార్థులను తేజ విద్యాలయ ప్రిన్సిపాల్ రమాదేవి అభినందించారు.





## అనాథ శవానికి అంత్యక్రియలు

**ఖమ్మం, (జనం సాక్షి):**

గత నాలుగు రోజుల క్రితం ఖమ్మం జి ఆర్ పి పోలీస్ పరిధిలో నర్తకి టాకీస్ ప్రాంతంలో గుర్తుతెలియని ఈ 50 సంవత్సరాల మగ వ్యక్తి రైలు నుండి జారిపడి మృతి చెందినాడు. మృతదేహం దగ్గర ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతదేహాన్ని పోలీసు వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచారు. ఇప్పటివరకు ఈ మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాథ శవంగా భావించి జి ఆర్ పి పోలీసులు శవ పరీక్ష అనంతరం అంత్యక్రియలు చేయమని అన్నం ఫౌండేషన్ కి అనుమతి పత్రాన్ని ఇచ్చినారు. రైల్వే పోలీస్ సిబ్బంది వైద్యశాల సిబ్బంది సమక్షంలో మార్చురీ నుండి మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి దహన సంస్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## రామన్నపేటలో వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు

**రామన్నపేట, నవంబర్ 7 (జనంసాక్షి):**
వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రామన్నపేట మండల వ్యాప్తంగా వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సుభాష్ విగ్రహం సెంటర్ లో రాచకొండ సిపి ఉత్తర్వుల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు తహసిల్దార్ లాల్ బహదూర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు, ప్రభుత్వ హాస్పిటల్ సిబ్బంది, మండల ప్రజలతో కలిసి వందేమాతరం ఆలాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ గేయాన్ని బంకించంద్ర చటర్జీ 1875 నవంబర్ 7 వ తేదీన అక్షయ నవమి నాడు రచించారు. ఈ పవిత్ర గీతం స్వాతంత్ర సమరయోధుల్లో రగిలించిన ఐక్యతా భావనే మనఅందరికీ ఆదర్శమని అన్నారు. ఆ స్ఫూర్తితో మన భావి తరాల కోసం, వారి అభివృద్ధి కోసం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు.



మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనం సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజానాట్యమండలి వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. వేములపల్లి, మాడ్గులపల్లి మండల అధ్యక్షులు కార్యదర్శులతో పాటు రెండు మండలాలకు చెందిన మారో 25 మంది కమిటీ సభ్యులను శుక్రవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రజానాట్య మండలి వేములపల్లి మండల కార్యదర్శి గా బొల్లె ద్దు కరుణాకర్,మండల అధ్యక్షులుగా ఇట్టమల్ల లక్ష్మణ్, మాడ్గులపల్లి మండల కార్యదర్శిగా పందిరి దేవదానం,మండల అధ్యక్షురాలుగా భూపతి శైలజను మండల మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తమ గళంతో ప్రజలను చైతన్యవంతం చేసి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు.

### స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులలో

## స్ఫూర్తి నింపిన గీతం వందేమాతరం

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**నల్లగొండ, నవంబర్ 7 (జనంసాక్షి)**
1875 నవంబర్ 7న బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి వందేమాతర గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్పి శివరాం రెడ్డి, సిఐలు వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాఘవరావు, మహా లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.





### విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా వందేమాతరం

## 150వ వార్షికోత్సవ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 7 (జనం సాక్షి):**
మండలంలోని దేశ్ముఖి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం వందేమాతరం 150వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వై.వి. దాసేశ్వరరావు మాట్లాడుతూ కవీంద్రుడు బంకింఛంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గేయం కోట్లాది భారతీయుల్లో స్ఫూర్తి, ఉత్తేజాన్ని నింపిందన్నారు. సమరయోధులకు మనోబలాన్ని, దేశ ప్రజలకు ఉద్యమ ఉత్సాహాన్ని అందించిందని గుర్తుచేశారు. వందేమాతరం కేవలం ఒక గేయం కాదని, అది భారతీయాత్మ యొక్క సమష్టి స్వరమని ప్రొఫెసర్ పేర్కొన్నారు. యువతలో జాతీయతా భావం, దేశభక్తి పెంపొందించడంలో ఈ గేయం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో యావత్ దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన ఈ గేయం ప్రాముఖ్యతను నేటి తరానికి అవగాహన చేయడం ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



**భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వందేమాతర గీతం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా భువనగిరి పట్టణ వినాయక చౌరస్తా వద్ద వందేమాతర గీతం ఆలపించడం**

భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వందేమాతర గీతం రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా భువనగిరి పట్టణ వినాయక చౌరస్తా వద్ద వందేమాతర గీతం ఆలపించడం జరిగింది.

ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాట్లాడుతూ భారత దేశ జాతీయ గేయం అయినటువంటి " వందేమాతర" గీతాన్ని బంకీమ్ చంద్ర చటర్జీ రచించారని "వందేమాతరం" అంటే మాతృభూమికి వందనం అనే అర్థంతో దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సమరయోధులు వందేమాతరం నినాదంతో బ్రిటిష్ వారిని గడగడలాడించి దేశాం నుండి వారిని తరిమేసి భారతదేశనికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చారని దేశ ఐక్యతకు గౌరవానికి ప్రతీక అయినటువంటి వందేమాతర గేయాన్ని ప్రతి ఒక్కరూ స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

ఈ సందర్భంగా పాల్గొన్నవారు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా , సుర్వి శ్రీనివాస్ గౌడ్ , నీలం రమేష్, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, గుల్లన తిరుమలేష్, ఏనుగు సతీష్ రెడ్డి, తాడూరి రాజ్ కుమార్, వస నర్సింగ్, ఎదగాని సంతోష్, రాజు చారి, శ్రీనివాస్, రత్నపురం ప్రవీణ్, ప్రేమ్ కుమార్, నరేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### సీఐటీయూ ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి

**మిర్యాలగూడ, నవంబర్ 7 (జనంసాక్షి)**
మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులకు అవసరమైన యూనిఫామ్, సబ్బులు, నూనె, చెప్పులు అందజేయాలన్నారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాలను కాపాడేందుకు ప్రతి రోజు బెల్లం ఇవ్వాలని కోరారు. నెలకొకసారి కార్మికులకు మెడికల్ చెకప్ లు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న పీఎఫ్ వెంటనే కార్మికుల ఖాతాలో జమ చేయాలన్నారు. ప్రతి శని, ఆదివారాల్లో ఒక పూట పని చేయించుకుంటున్నారని అలా కాకుండా సెలవు రోజు పూర్తిగా సెలవు ఇవ్వాలని కోరారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్పందించిన కమిషనర్ శ్రీనివాస్ డిసెంబర్ 15 నాటికి ఎంఎల్ఏ, సబ్ కలెక్టర్ అధ్వర్యంలో మెటీరియల్ అందజేస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, ఎం సి పి ఐ యు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకన్న, మోహన్, ఎల్లయ్య, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరం

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 7 (జనం సాక్షి):**
మండలంలోని జూలూరు, కాప్రాయ్‌పల్లి పెద్దగూడెం గ్రామాల్లో శుక్రవారం పీవీ నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ, పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మెగా పశువైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 700 పశువులకు గాలికుంటు టీకాలు, 150 పశువులకు వైద్య సేవలు, 800 జీవాలకు నట్టల నివారణ మందులు అందజేశారు. యూనివర్సిటీ అధ్యాపకులు రైతులకు పశుపోషణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ డా. బి. గోపి, ఐఏఎస్, యూనివర్సిటీ డీన్ డా. ఉదయ్ కుమార్, అసోసియేట్ డీన్ డా. మాధురి, డా. కళ్యాణి, డా. విశ్వేశ్వర్, డా. కవిత, జిల్లా పశువైద్యాధికారి డా. జానయ్య, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రమణారెడ్డి, స్థానిక పశు వైద్యులు డా. అశోక్ బాబు, డా. శ్రీనివాస్, డా. రఘు, డా. రామచంద్ర రెడ్డి, డా. శ్రీధర్ రెడ్డి, డా. పృథ్వి, డా. శ్రీకాంత్, వ్యవసాయ అధికారి శైలజ, తదితరులు పాల్గొన్నారు.



### గొప్ప మనసు చాటుకున్న గ్రామస్తులు, బాధిత కుటుంబానికి

# 50 వేల ఆర్థిక సహాయం



**గుర్రంపోడు, నవంబర్ 7, (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం కట్టవారిగూడెం గ్రామానికి చెందిన షేక్ బాబు గత నెల రోజుల క్రితం గుండె పోటు కారణంగా మృతి చెందాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు ,తండ్రి మీద ఆధార పడి చదువుకునే జీవితాలు,తల్లి మతి స్థిమిత వ్యాధితో జీవిస్తుంది . గ్రామస్థులందరితో స్నేహ పూర్వకంగా పలకరించే వ్యక్తి వీరి మధ్య లేకపోవడందీంతో చలించిపోయిన గ్రామస్తులు, శుక్రవారం రోజున బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆ కుటుంబానికి చేదోడుగా పిల్లల చదువుల కొరకు అవసరాలకు ఉపయోగం కావాలనే కాంక్షతో తోచినంతగా సహాయం చేయడం చేశారు. గ్రామంలోని పెద్దల సమక్షంలో 50 వేల రూపాయలు సేకరించి ఆ కుటుంబానికి అందజేసి గొప్ప మనసు చాటుకున్నారు. ఇది మానవత్వానికి నిదర్శనం, కష్టకాలంలో ఒకరికొకరు అండగా నిలబడటాన్ని చూసి గ్రామస్తులంతా వారిని అభినందించారు. గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో ఏ ఆపద వచ్చినా మేము ముందుంటామని, ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాడ చక్రవర్తి,కట్ట శ్రీశైలం, కట్ట లింగయ్య, పర్సనబోయిన వెంకన్న, కట్ట రామకృష్ణ ,కట్ట వెంకటేశం, చాడ రాంబాబు ,చాడ రవి, కట్ట మల్లేష్ ,కట్ట నరసింహ కట్ట, ఏడుకొండలు కట్ట సైదులు పాత పుల్లయ్య,గ్రామ యువకులు, స్నేహితులు , తదితరులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న పినపాక రైతులు

**○ జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు**





**పినపాక, నవంబర్ 07(జనంసాక్షి):**
మండలంలోని రైతులు సాంకేతిక సలహాలను అనుసరించి ఆధునిక వ్యవసాయ పద్ధతులతో మంచి ఫలితాలను సాధిస్తున్నారని జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు అన్నారు. శుక్రవారం ఆయన పినపాక మండలంలో ఏఈఓ రమేష్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం పథకంలో భాగంగా పినపాక గ్రామానికి చెందిన రైతు శ్రీ ఎల్లు సతిరెడ్డి డబ్ల్యూజిఎల్-44 (సిద్ధి) రకం వరి వంగడం సాగు చేశారన్నారు. ఈ రకం పంట ఈ సీజన్లో వచ్చిన అధిక వర్షాలు, కంకి నల్లి, మెడ విరుపు, ఆకుముడత వంటి తెగుళ్లను సమర్థవంతంగా తట్టుకొని, మిగతా వంగడాల కంటే అధిక దిగుబడి ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా రైతు సతిరెడ్డి మాట్లాడుతూ ఈ రకం ద్వారా ఎకరాకు 48 బస్తాల వరకు దిగుబడి వచ్చిందన్నారు. తెగుళు ఉన్నప్పటికీ పంట బాగా పండిందని. ఈ ధాన్యాన్ని కుటుంబ వినియోగం కోసం వాడుకుంటానని అని సంతోషం వ్యక్తం చేశారు.అలాగే సీతంపేట గ్రామానికి చెందిన సాల్వేరు రఘుపతి రావు కూడా వ్యవసాయ శాఖ సూచన మేరకు అదే రకం వంగడాన్ని కరివేద విధానంలో ప్రయోగాత్మకంగా సాగు చేశారు. గత 40 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్న ఆయన మాట్లాడుతూ ఇంత చక్కగా పంట ఎప్పుడూ చూడలేదన్నారు. తెగుళ్లు వచ్చినా పంట బలంగా నిలిచిందని. మంచి కంకులు వచ్చాయని, బెరుకులు లేవని తెలిపారు.వచ్చే వానాకాలంలో తోటి రైతులకు ఈ విత్తనాలను స్వయంగా సరఫరా చేయాలనుకుంటున్నానని అని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.





## 'వందేమాతరం' అంటూ.. సామూహిక గీతాలాపన

**మిర్యాలగూడ, నవంబర్ 07,( జనంసాక్షి)**
భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని ఉర్రూతలూగించిన వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా పట్టణాలు పల్లెల్లో సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించారు. బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గీతం యావత్ భారతావని ఏకం చేయటం లో తోడ్పడింది. స్వాతంత్ర్య అనంతరం వందేమాతరాన్ని జాతీయగీతం గా ప్రకటించారు. నాటినుండి ప్రభుత్వ కార్యక్రమాలలో వందేమాతర గీతం ఆలాపించడం అనవైతిగా మారింది. 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో ఆ గీతానికి ఉన్న గొప్పతనాన్ని చాటెందుకు యావత్ భారతావని ఒకేసారి వందేమాతర గీతం ఆలపించాలంటూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రైవేటు సంస్థలు ప్రజలు వందేమాతరం గీతాలాపన చేశారు.

## మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

**రంగుమారిన దాన్యం కొనుగోలు చేసి అండగా ఉండాలి : తిరుమలగిరి అశోక్**



**మిర్యాలగూడ, నవంబర్ 07,( జనంసాక్షి)**
అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు రైస్ మిల్లర్లు అండగా నిలబడి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ కోరారు. శుక్రవారం పట్టణంలోని జ్యోతిబాపూలే బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పులు చేసి ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు పంట చేతికొచ్చే టైంలో వర్షాల వలన పంట నేలరాలి నీటిపాలైన పరిస్థితులు ఉన్నాయన్నారు. నేల కొరిగిన ధాన్యం ను మిషన్లు కోయలేని బాధాకర పరిస్థితిలు నెలకొన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మిల్లుకు తీసుకువచ్చిన ధాన్యాన్ని రకరకాల కొర్రీలు పెట్టడంతో రైతులు మరింత ఆవేదన చెందుతున్నారు అన్నారు. మిల్లర్లు తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలబడాలని కోరారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేగొండి మురళి యాదవ్, పున్నా రాములు, ఈశ్వర చారి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సామిల్ అండ్ టింబర్ డిపో అసోసియేషన్ పట్టణ అధ్యక్షులుగా పర్వతం సైదాచారి

**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణ సామిల్ అండ్ టింబర్ డిపో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఆ సంఘ జిల్లా అధ్యక్షులు తౌడొజు సలేంద్రా చారి అధ్యక్షతన జరిగిన సూర్యాపేట పట్టణ సామిల్ అండ్ టింబర్ డిపో అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షులుగా పర్వతం సైదాచారి, ప్రధాన కార్యదర్శిగా కల్లూరి మురళీకృష్ణ, కోశాధికారిగా బహురోజు ఉపేంద్రాచారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి అనిల్, గుడిపాటి కిరణ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమల్లు నరసింహచారి,జిల్లా ఉపాధ్యక్షులు కటకం ఉప్పలయ్య, తౌడొజు ఉపేంద్రాచారి,పర్వతం నాగచారి ,ముత్యాల వెంకటచారి ,తుంగతుర్తి ఉపేంద్రాచారి,తౌడొజు రవీంద్రాచారి, శ్రీరామోజు శ్రీనివాసచారి,జంపాల సందీప్ ,బింగి రాజు , తుంగతుర్తి శ్రీనివాసచారి, రామబ్రహ్మంచారి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మూడు విద్యుత్ స్తంభాలపై ఉన్న వైరు చోరీ

**కొత్త లింగాల సెక్షన్ ఏఈ శ్రీనివాసులుకి ఫిర్యాదు చేసిన వ్యవసాయ రైతు ఆంగోత్ లక్ష్మణ్**



**కామేపల్లి,నవంబర్ 7(జనం సాక్షి):**
కామేపల్లిమండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామ సమీపంలో పంట చేనులో ఉన్న వ్యవసాయ విద్యుత్ స్తంభాల పై ఉన్న వైర్ ను గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారు.ఈ సంఘటన మండలంలోని రామకృష్ణాపురం గ్రామ సమీపంలోని ఆ గ్రామానికి చెందిన వ్యవసాయ రైతు ఆంగోత్ లక్ష్మణ్ పంట చేనులో పత్తి మిర్చి తోట వేశాడు.అతని వ్యవసాయ బాయి నుండి పంట చేనుకు నీరు పెట్టడానికి విద్యుత్ శాఖ ఏర్పాటుచేసిన పోల్స్ పై ఉన్న తీగను గురువారం రాత్రి దొంగలు రైతు వ్యవసాయానికి సంబంధించిన మూడు విద్యుత్ స్తంభాలపై ఉన్న వైర్ ను దొంగిలించారు. శుక్రవారం ఉదయం పంట చేనుకు వెళ్లిన రైతు లక్ష్మణ్ చోరీ జరిగిన విషయాన్ని కొత్త లింగాల సెక్షన్ విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు కు లిఖితపూర్వకంగా తెలియజేశాడు.దీనిపై విచారణ జరిపి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఏఈ శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు.

## దుబ్బ రూప మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్



**మాడ్గులపల్లి (నల్లగొండ) (జనంసాక్షి):**
మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప ఆకస్మిక మరణం పట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ సంతాపం తెలిపారు. ఆమె మృతి పట్లతీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఇటీవల జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో తనతో పాటు చురుకుగా పాల్గొన్నదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీఏకార్యక్ర మం చేపట్టిన దుబ్బ రూప ఆ కార్యక్రమంలో పాల్గొ ని విజయవంతం చేయడంలో తన వంతు కృషి చేశారని ఆయన అన్నారు.దుబ్బ రూప మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని సంతాపం వ్యక్తం చేశారుఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరా లని ప్రార్థించారు.

# ర్యాగింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల పట్ల స్నేహంగా మెలగాలి**

**ర్యాగింగ్ చేస్తే కళాశాల నుండి బహిష్కరణతో పాటు క్రిమినల్ కేసులు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ, నవంబర్ 7 ( జనంసాక్షి)**
నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్లు మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ శుక్రవారం స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ , నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి లతో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు.వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ , హెచ్ ఓ డి లు,అధ్యాపక బృందం, విద్యార్థి సంఘాల నాయకులు, మెంటర్లు, విద్యార్థులతో ఆమె విడివిడిగా చర్చించారు.మీడియాలో వచ్చిన వార్తల దృష్ట్యా నిజంగా వైద్య కళాశాలలో జరిగిన సంఘటనలను వివరించాలని ఆమె విద్యార్థులను అడిగారు.తమను ఎవరు ర్యాగింగ్ చేయ లేదని, స్నేహపూర్వక వాతావరణంలోనే తాము ఉన్నామని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ర్యాగింగ్ అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటున్నదని, ఎవరైతే ర్యాగింగ్ కు పాల్పడతారో వారు చట్టరీత్యా తప్పు చేసిన వారవుతారని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. కళాశాలల్లో ర్యాగింగ్ జరగకుండా ప్రతి వైద్య కళాశాలకు మెంటర్లను ఏర్పాటు చేయడమే కాకుండా, ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని , ఎక్కడైనా ర్యాగింగ్ కు పాల్పడినా, ర్యాగింగ్ రూల్స్ కు వ్యతిరేకంగా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎలాంటి రికమండేషన్లు పనిచేయవని,





విలువైన జీవితాన్ని విద్యార్థులు కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏవైనా సమస్య ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావాలని, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడవద్దని సూచించారు .తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను చదివిస్తారని, ఒక డాక్టర్ గా రాణించేందుకు ఎంతో కష్టపడి నీట్ రాయడంతో పాటు, 5 సంవత్సరాలు ఎంబిబిఎస్ విద్యను అభ్యసించాల్సి ఉంటుందని, సమాజంలో ఒక మంచి డాక్టర్ గా సేవలందించే విషయంపై వైద్య విద్యార్థులు దృష్టి సారించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను బాధపెట్టకుండా వారి గురించి ఆలోచించాలని ఆమె వారికి హితబోధ చేశారు. ర్యాగింగ్ వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందన్నారు. ర్యాగింగ్ చేస్తే కళాశాల నుండి బహిష్కరణకు గురి కావడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదవుతాయని, దీనివల్ల జీవితమే నాశనం అయిపోతుందని తెలిపారు. నల్గొండ వైద్య కళాశాలపై వచ్చిన ర్యాగింగ్ అంశం తీవ్రంగా పరిగణించి సీసీటీవీ ఫుటేజీలను సైతం పరిశీలించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. ఇకపై వైద్య కళాశాలలో ఆకస్మికంగా విద్యార్థుల గదులను తనిఖీ చేయడం జరుగుతుందని, ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అదే సమయంలో ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకు రావాలని, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ లేదా నల్గొండ ఆర్డిఓ కు తెలియజేయాలని సూచిస్తూ వారి ఫోన్ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ , స్థానిక ఆర్డిఓ అశోక్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, అధ్యాపక బృందం ఉన్నారు.



## ప్రజా పోరాటాలలో అనసూర్య కుటుంబం కీలక పాత్ర

**పోరాట ఫలితమే పోడు సాగు - సీపీఐ(ఎం)**

**కారేపల్లి, నవంబర్07(జనంసాక్షి) :**
ప్రజాపోరాటాలలో దారావత్ అనసూర్య కుటుంబం కీలక పాత్ర పోషిస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావులు అన్నారు. కారేపల్లి మండలం మాణిక్యారం (గుడితండా)లో సీపీఐ(ఎం) శాఖ సభ్యులు, గిరిజన సంఘం నాయకులు ధరావత్ వశ్యానాయక్ సతీమణి అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మఅతి చెందారు. ఆమె సంస్మరణ సభ వజ్జా రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ మాణిక్యరం ప్రాంతంలో సీపీఐ(ఎం) నిర్వహించే అనేక ఉద్యమ పోరాటం దారావత్ వశ్య నాయక్, అతని సతీమణి అనసూర్యలు ముందుండేవారన్నారు. భర్త వశ్యానాయక్ తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడి పని చేయుటలో అనసూర్య సంపూర్ణ సహాకారం అందిస్తూ ప్రోత్సహించేవారన్నారు.కార్యక్రమాల్లో ప్రజలందరూ కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. అంతకు ముందు అనసూర్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు మెరుగు రమణ, మండల కార్యదర్శి కె.నరేంద్ర, నాయకులు కొండబోయిన ఉమావతి, కరపటి సీతారాములు. కల్తీ రామచంద్రయ్య, పోతర్ల నాగేశ్వరరావు, భూక్య రమేష్, చల్ల మల్లమ్మ, పాయం వరలక్ష్మి, సాగబోయి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ లు కరపటి సీతమ్మ, ధారావత్ కిషన్,భూక్య సైదా, భూక్య రంగారావు, డీసీసీబీ డైరెక్టర్ దారావత్ బద్దులాల్, కొత్తూరి రామారావు, బిఆర్ఎస్ యువజన నాయకులు ధారావత్ వికాస్, అనసూర్య భర్త దారావత్ వశ్యా నాయక్ కుమార్తె శ్రావణి, అల్లుడు హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేని పత్తి వ్యాపారస్తులకు నోటీసులు

**కారేపల్లి, నవంబర్07 (జనంసాక్షి) :**



కారేపల్లి లైసెన్స్ లేకుండా పత్తి వ్యాపారం చేస్తున్న వ్యారస్తులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఇల్లందు మార్కెట్ పరిధిలోని వ్యాపారస్తులు తప్పని సరిగా లైసెన్స్ తీసుకోని పత్తి, ఇతర పంటలను కొనుగోలు చేయాలని అవగాహన కల్పించినా వ్యాపారస్తులు లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఏఎంసీ కార్యదర్శి నరేష్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది పత్తి కౌంటర్ల పై దాడి చేసి వారికి నోటీసులు ఇవ్వటంతోపాటు నిల్వఉన్న పత్తికి మార్కెట్ ఫీజు వసూలు చేశారు. కాంటాలను స్వాధీనం చేసుకోని ఇల్లందు మార్కెట్‌కు తరలించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది రంజిత్, మధు, రమేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు**

**పెన్ పహాడ్ నవంబర్ 07 (జనంసాక్షి) :**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పెన్ పహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు మెరుగుపరచాలని కోరారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించాలనీ అన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వ ఆసుపత్రికి అటెండర్ ల సంఖ్యను పెంచాలని ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న ఏఎన్ఎం లను పర్మనెంట్ చేయాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని 50పడకల ఆసుపత్రిగా రూపొందించాలన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండమీది రాములు, సిఐటియు జిల్లా నాయకులు రణపంగ కృష్ణ, రైతు సంఘం నాయకులు గుర్రం గోపాల్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రణపంగ బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు...





## అమరుల సంస్మరణ సభలో ఆవునూరి మధు

**కారేపల్లి, నవంబర్07(జనంసాక్షి) :**
సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శనివారం అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించారు. న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మాధారంలో జరిగిన సంస్మరణ సభలో ఆ పార్టీ కేంద్రరాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, గౌని ఐలన్నలు మాట్లాడారు. అసమనతలు లేని సమాజంకోసం ఎందరు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. పేదలకు భూమి కొరకు భుక్తి కొరకు పోరాడిన అమరుల త్యాగాలు చిరస్మరనీయమన్నారు. మాస్ లైన్ ఆధ్వర్యంలో తొడితలగూడెం, మాధారం గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో మాస్ లైన్ జెండాలను ఎగరవేసి అమరవీరులకు జోహార్లు ఆర్పించారు. మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల ఆశోక్ మాట్లాడారు. ఈకార్యక్రమాలలో న్యూడెమోక్రసీ నాయకులు వై.ప్రకాశ్స కోలా లక్ష్మినారాయణ, కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, కుర్ర శ్రీను, వై.జానకీ, గడ్డం వెంకన్న, కాలేటి నాగేశ్వరరావు, అలెం చంద్రయ్య, మాస్ లైన్ నాయకులు పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్వి. రాకేష్, మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీఫ్, నాయకులు వేములపల్లి వీరన్న, కొయ్యల శ్రీనివాస్ బిక్కసాని భాస్కర్, అంబటి వెంకటేశ్వర్లు, శ్రీను రంగ్య, కనకరాజు, సోనీ, జోగ నాగేశ్వరరావు ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లు తమ జీవిత ధృవీకరణ పత్రాన్ని ఆన్ లైన్లో పంపించాలి : 31 డిసెంబర్ 2025 చివరి తేదీ

**దేవరకొండ, నవంబర్ 07(జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వ నుండి పెన్షన్లు పొందేవారు తప్పనిసరిగా నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికేట్ సబ్మిట్ చేయాల్సి ఉంటుందని, డిసెంబర్ 31లోగా ఈ జీవిత ధృవీకరణ పత్రాన్ని (లైఫ్ సర్టిఫికెట్స్) ఆన్లైన్లో సమర్పించాలని దేవం కొండ ప్రభుత్వా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి తెలిపారు. శుక్రవారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. 31 డిసెంబర్ 2025 లోపు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించకుంటే జనవరి మాసంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పెన్షన్ నిలిపివేయబడు తుందని పేర్కొన్నారు. ఆన్లైన్లో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించుటకు పెన్షనర్ ఐడెంటి కార్డు,ఆధార్ కార్డు, ఆధార్కు లింక్ చేయబడిన నెంబర్ గల ఫోన్, బ్యాంకు ఖాతా పుస్తకం పాస్పోర్ట్ సైజ్ ఫోటో వెంట తీసుకొని రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్య క్షులు, ఆకులపల్లి ఇజక్,పడమటి శాంత కుమారి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి



సత్యమూర్తి,కంచర్ల నారాయణ రెడ్డి జిల్లా కార్యదర్శి,అలంపల్లి శ్రీనివాసులు, నాగమణి, శ్రీనివాసులు, లక్ష్మయ్య,ముడావత్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.